# తెలుగు భాషాసాహిత్యాలకు క్రైస్తవులు చేసిన సేవ

మనిషిలోని భావాల్ని, ఆలోచనల్ని, తలంపుల్ని బయటకు వ్యక్తీకరించే సాధనం భాష. అది దైవ ప్రసాదితం. భాష రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి వాగ్రూపం, అంటే మాట్లాడటం, రెండవది లిఖిత రూపం, అంటే రాత పూర్వకం. ఆది 1వ అధ్యాయం ప్రకారం ఆదిలో దేవుడు వాగ్రూపంలో ఈ సృష్టినంతటిని ఉనికిలోకి తేగా, లిఖితరూపంలో తనను తాను ప్రత్యక్ష్య పర్చుకున్నాడు. అదే దైవవాక్యమైన బైబిలు.

మానవుడు అతి సునాయాసంగా అంతరిక్షంలోకి పెళ్తున్న ఈ యుగంలో, శాస్త్ర సాంకేతిక వైద్య వ్యాపార కళా రంగాలు ఎంతో అభివృద్ధి చెంది, కంప్యూటర్ యుగంగా పిలువబడ్తున్న ఈ యుగంలో భాషలేకుండా ఈ ప్రపంచాన్ని ఒకసారి ఊహించగలమా?

ఈనాడు భూమ్మీద సుమారు 7000ల భాషలు వ్యవహారంలో ఉన్నాయి. భాషా శాస్త్రజ్ఞులు పీటన్నిటిని కొన్ని భాషాకుటుంబాలుగా పిభజించారు. ఈ భూమ్మీద పుట్టే ప్రతి ఒక్కరూ ఏదో ఒక భాషాకుటుంబంలో భాగస్తులే. నేడు మనందరం ఇక్కడచేరి, తెలుగు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొంటున్నాం. ఎందుకంటే మనమంతా తెలుగు భాషావ్యవహర్తలం కాబట్టి. అంటే భాష అనేది మన గుర్తింపును (identity)ని సూచిస్తుంది. ఈగుర్తింపు ఇహపరలోకాల్లో కూడా కొనసాగుతుందనడానికి ఋజువు ప్రకటన గ్రంథం 7వ అధ్యాయంలో చూస్తే తెలుస్తుంది. "... ప్రతిజనములోనుండియు, ప్రతి వంశములోనుండియు, ప్రజలలోనుండియు, ఆయా భాషలు మాట్లాడువారిలోనుండి వచ్చి ఎవడునూ లెక్కింపజాలని ఒక జనసమూహము కనబడెను". దీన్ని బట్టి భాషకెంత ప్రాధాన్యత ఉందో తెలుస్తుంది.

ఇక తెలుగు క్రైస్తవ సాహిత్యాన్ని పరిశీలిస్తే, దీన్ని రెండురకాలుగా పిభజించవచ్చు. 1. అనువాద సాహిత్యం, 2. స్వతంత్ర సాహిత్యం. తెలుగు సాహిత్యంకూడా నన్నయ భారతానువాదంతో మొదలయింది. తెలుగుబైబిలు అనువాదం ద్వారా మనలో ఎక్కువమంది దేవున్ని తెలుసుకోగలిగాం. అంతేకాదు, తెలుగుబైబిలు అనువాదం, తెలుగు కీర్తనలు, పిపిధ రకాల జానపద ప్రక్రియలు, అన్నీ తెలుగుభాషాసాహిత్య అభివృద్ధిలో భాగం. ఈనాడు ఆంధ్రప్రదేశ్ లోనూ, ఆయాప్రదేశాల్లో చెదరి ఉన్న తెలుగువారు మొత్తంకలిపి దాదాపు 3 మిలియన్ లమంది నిత్యం తెలుగుబైబిలును చదువుతారు. వేలకొలది పాటల్ని అనుదిన ప్రార్థనల్లో పాడుకొంటారు, పింటారు. ఇవే కాకుండా ఎన్నోజీపితచరిత్రలు, ఎంతో క్రైస్తవసాహిత్యం తెలుగులోకనువదించబడింది,

ఎన్నో స్వతంత్ర రచనలు కూడా ఆవచ్చాయి. అవన్నీ క్రైస్తవుల ఆధ్యాత్మిక జీవితాలకి తోడ్పడటమే కాదు గానీ తెలుగు భాషా సాహిత్యాల్లో భాగమయ్యాయి. ఎలాగంటే, అనువాదల ద్వారా భాష అభివృద్ధి చెందుతుంది.

బైబిలు అనువాదాన్ని మనకందుబాటులో తేవడానికి మిషనరీలు మొదలుకొని నాటి ప్రభుత్వోద్యోగులు, మన స్వదేశీ పూర్వీకులు పడిన శ్రమలు, చేసిన త్యాగాలు మరువలేనివి. బెంజమిన్ షూల్జ్, ఫిలిప్ ఫేబ్రియస్, కెప్టెన్ డాడ్స్, విలియం కేరీ, జార్జ్ క్రాన్, అగస్టస్ దిగ్రాంజెస్, జాన్ గోర్డన్, ఎడ్వర్డ్ ప్రిచెట్, జె. రీడ్, న్యూవెల్, జె.డబ్ల్యూ. గోర్డన్, యు.ఆర్. జాన్సన్, సి.పి. బ్రౌన్, జి.ఆర్. క్రో, ఇంకా ఎందరో మిషనరీలు, ప్రభుత్వ ఉద్యోగులు బైబిల్ను తెలుగులోకనువదించడమే కాకుండా వివిధ రకాల వ్యాకరణ గ్రంథాల్ని, పదకోశాల్ని(dictionaries) రాసి తెలుగుభాషా సాహిత్యాలకు ఎనలేని కృషి చేశారు. తెలుగు బైబిలు అనువాదం ఎంతో ఉన్నతమైనదై, నేటికీ అనువాద సాహిత్యానికే అలంకార ప్రాయంగా వెలుగొందుతుంది.

ఇక స్వదేశీ పండితుల విషయానికొస్తే, వేదాంతరసాయన కావ్యకర్త అయిన ఆనందరాయరనే కవి తెలుగులో బైబిల్ను పద్యకావ్యంగా అనువదించాడు. సంప్రదాయ సిద్ధమైన ఈ కావ్యాన్ని భాషలోనూ, భావంలోనూ, ఆచార్యవ్యవహారాల్లోనూ, దేశీయసంప్రదాయప్రయోగాల్నుపయోగించి ఉత్తమంగా తీర్చిదిద్దాడు. ఏలూరు వాస్తవ్యుడు, లక్కవరం జమీందారైన రాజా మంత్రిప్రగ్గడ భుజంగరావు బైబిల్లోని క్రొత్తనిబంధనను అనువదించి, "నవనిబంధన" అనేపేరుతో పద్యకావ్యంగా అనువదించాడు. దీనితోబాటు, నీతివాక్యరత్నావళి, క్రీస్తుమతసారము, సత్క్రైస్తవ శతకము, ప్రార్ధనా విధానం, ఇత్యాదివెన్నో రచనలెన్నో చేశాడు.

స్వదేశీ క్రైస్తవ కావ్యాల్లో మొదటిగా పేర్కొనదగినది పింగళి ఎల్లనార్యుడు రాసిన సర్వేశ్వర మహాత్మ్యం అని పిలవబడ్డ తోభ్య చరిత్రం. రెండవది 18వ శతాబ్దం చివరలో మంగళగిరి ఆనందకవి రచించిన వేదాంతరసాయనం అనే చంపూ ప్రబంధకావ్యం. దీనితరువాత, మల్లెల తిమ్మరాజు అనునతడు జ్ఞానచింతామణి అనే కావ్యాన్ని రాశాడు. గతశతాబ్దంలో పురుషోత్తం చౌదరి, పులిపాక జగన్నాధంలు వరుసగా క్రైస్తవ నీతిప్రకాశిక, నీతి బోధిని అనే కావ్యాల్ని రాసి ప్రచురించారు. ఇరవయ్యోశతాబ్దంలో ప్రముఖంగా పేర్కొనదగ్గవాడు నవయుగ కవిచక్రవర్తి, కళాప్రపూర్ణ, ఇత్యాది బిరుదాంకితుడైన గుర్రం జాషువా. ఇతడు రచించిన క్రీస్తుచరిత్ర కేంద్రసాహిత్యబహుమానం పొందిన గ్రంథం. దీనిలో బైబిల్లోని సంఘటనల్ని

కావ్యరూపంలో, బైబిల్లోని మూలభావం చెడకుండా కావ్యశిల్పం పిడకుండా రచనల్ని సాగించాడు. ఇతడుచేసిన ఇతర రచనల్లో పేర్కొనదగినవి ఫిరదౌసి, గబ్బిలం, కాందిశీకుడు, బుద్ధచరిత్ర, ముంతాజమహలు, దేశభక్తి, అనాథ, ఇంకా ఎన్నో.

కవిశేఖర కంతేటి చిన్న జాన్ రచించిన యేసుక్రీస్తు చరిత్ర అనేది ఛందోవ్యాకరణ బద్ధమైన పద్యకావ్యం. ఈ కవులు ఉపయోగించిన ప్రయోగాల్లో తెలుగు దేశీయత ఉట్టిపడుతుంది. ఉదాహరణకి సిలువపై మరణించిన యేసును చూచి మరియ కన్న కడుపు వగచిన తీరు వర్ణనాతీతం. మచ్చుకు కడుపారంగసి పెంచుకొంటిని ... నాదు పసిడికొండవుకదా... ఇలాంటి ప్రయోగాలు తల్లియైన మరియ మాతృత్వానికి, ప్రేమవాత్సల్యతలకు ప్రతీకలు కాగా, కవిగారి దేశీయ కవితాప్రయోగాలకు పరాకాష్ట. 19వ శతాబ్దాంతంలోనూ, 20వ శతాబ్దంలో వెలసిన కవుల్లో పేర్కొనదగినవారు పురుషోత్తమ చౌదరి, పులిపాక జగన్నాథం, పిడపర్తి ఎజ్రా గారు, బొమ్మిరెడ్డి వేమారెడ్డి, మంగమూరి దేవదాస్, అల్లూరి పెదవీరాస్వామి, మురారి దావీదు, మల్లెల దావీదు, బొంతా సమూయేలు, చార్లెస్ కిస్సింగర్, మొ||వారు 15 మందికి పైగా ఉన్నారు. వీరు రాగతాళ శృతిలయ సహితంగా తమ రచనల్ని సాగించారు. వారు రచించిన కీర్తనలన్నీ ఈనాటికీ ఎంతో ప్రాచుర్యంలో ఉన్నాయి.

ఉదా: శంకరాభరణం రాగం, ఆది తాళాం లో రాయబడ్డ "దేవరనీ దీవెనలు ధారాళముగను వీరలపై...." అంటూ వివాహాది శుభకార్యాల్లో పాడే పాటను గమనించి ఉంటారు. అసలీ పాటలేని క్రైస్తవ వివాహాలుండవనడంలో అతిశయోక్తి లేదు. అలాగే "దేవ సంస్తుతి చేయవే మనసా! శ్రీ మంతుడగు యెహోవ సంస్తుతి చేయవే మనసా ..." అనే పాటను స్మరించని కృతజ్ఞతా వేడుక గాని, కూడిక గాని ఉండవనడంలో సందేహం లేదు. అలాగే "చింతలేదిక యేసు పుట్టెను..." అనే పాట, "వినరే యోనరులారా వీనులకింపు మీర..." అనే పాటలు పాడకుండా క్రీస్తుజన్మదిన వేడుకలు పూర్తికావు. ఇలాంటి గీతాలెన్నో లెక్కకు మించి ఉన్నాయి. ఈ కీర్తనలన్నీ మన తెలుగు కవుల భాషా సాహిత్యాల తోడ్పాటుకు నిలువెత్తు నిదర్శనాలు. ఒక్క ఆంధ్ర క్రైస్తవ కీర్తనల్లోనే దాదాపు 600 కు పైగా కీర్తనల వరకూ ఉన్నాయి. ఇక మన తరంలో వచ్చిన దేవరాజుగారి కీర్తనలు కానివ్వండి, ఫ్రాన్స్ జాషువా, జాన్ బిల్మోరియా, ఎజ్రా శాస్త్రి ఇంకా ఎందరో రాసిన, రాస్తున్న కీర్తనలు లెక్కకు మించినవి. ఈ కీర్తనల్లో అనుదిన ఆరాధనకు ఉపకరించే కీర్తనలతో పాటు, క్రిస్మసు, ఈస్టరు, నూతన సంవత్సరం, కోతపండుగ మొదలుకొని, ఎన్నో సందర్భాల్లో ఉపయోగించేవి ఉన్నాయి. ఇవే కాకుండా ఎన్నో అనువాద కీర్తనలు కూడ తెలుగులో ఉన్నాయి.

అవి అనువాదం అని బ్రాకెట్లలో చదివితే తప్ప అవి అనువాద కీర్తనలన్న విషయం తెలియదు.

ఒక్క కీర్తనలే కాక, నాటకాలు, నాటికలు, ఏకాంకికలు, హరి కథలు, బుర్ర కథలు మొదలగు వాటిని రాసి, ప్రదర్శిస్తుండడం చూస్తున్నాం. ఇలాంటి సాహిత్య ప్రక్రియలన్నీ తెలుగు భాషలోనూ, జానపద సాహిత్యంలోనూ భాగం. ఈ నాటక సాహిత్యంలో కృషిచేసిన వారిలో పేర్కొనదగిన వారు, కూచిపూడి రాజరత్నం, ఎస్. రామమూర్తి, జాన్ అత్తోట, గేరా ప్రేమయ్య, బీర్నీడి ప్రసన్న, గుర్రం జాషువా, నూతక్కి అబ్రహాం, పాటిబండ్ల ఆనందరావు మొదలగువారు ముప్పై మందికి పైగానే ఉన్నారు. వీరిలో అధిక భాగం క్రైస్తవ్య సంబంధితాలు కాగా, తక్కినవి సామాజిక ఇతివృత్తం కలిగినవి. వీరి నాటకాల్లో ఎక్కువ ప్రాచుర్యం వహించినవి క్రీస్తుపుట్టుక, సంసోను దెలీల, సిల్వధారి, మార్టిన్ లూథర్, పరివర్తన, ఇంకా ఎన్నో. క్రైస్తవ కవులు అన్ని సాహిత్య శాఖలు స్పృశించి, తెలుగు సాహిత్యానికి సుందర భూషణాల్ని సమకూర్చారు. క్రైస్తవరచయితలు తెలుగు మత సంస్కృతుల్లో కనబడే శ్రవణ, కీర్తన, స్మరణ, పాదసేవన, అర్చన, వందన, దాస్య, సఖ్య, ఆత్మనివేదన మొదలగు నవవిధ భక్తి మార్గాలను మేళవించి కీర్తనల్ని రాసారు. ఉదా. నేనునూ నా ఇంటివారునూ, లాలి లాలి..., ఓ యేసు నాహృదయం పాన్పుగ చేకొని, త్రాహిమాం క్రీస్తునాథ, ఇత్యాది చక్కని ఉదాహరణలు.

ఇదంతా మన ముందు తరాల వారు మనకందించిన బహుమానం, వారసత్వం. ఇదంతా కొనియాడదగిన విషయం. అయితే మరోవిషయాన్ని కూడా గమనించాలి. ఇదంతా మన బాధ్యతను కూడా గుర్తుచేస్తుంది. సుసంపన్నమైన మన తెలుగు భాషాసంస్కృతుల్ని పరిరక్షించుకోవలసిన గురుతర భాద్యత మనందరిది. మనవరికే కాదు, మన తరువాత తరాలగురించి కూడా ఆలోచించాలి. మన తర్వాత తరాలకు తెలుగు భాషాసంస్కృతుల్ని ఎలా అందించగలం, అందుకు చేపట్టవలసిన విధులేవి అని ఆలోచిస్తే, మొదటిగా, సహవాసాల్ని, ప్రార్ధనా కార్యక్రమాల్ని తెలుగు భాషలో కొనసాగనివ్వటం, మన పిల్లలకు తెలుగుభాషాతరగతులను నిర్వహించడం, పిల్లలతో తెలుగులో సంభాషించడం, రచనలు చేస్తూ, ప్రోత్సహిస్తూ, ముందుతరాలవారు మనకందించిన వారసత్వాన్ని కొనసాగించడం. వాటిని పిల్లలకు నేర్పించడం, ప్రదర్శనలివ్వడం.

ప్రస్తుతం మన ముందున్న మరో సదవకాశం, బర్కిలీలో ప్రారంభమైన తెలుగు భాషా బోధనకి సహాయసహకారాల్ని అందించడం. తద్వారా అమెరికాలో తెలుగు భాషా సంస్కృతుల్ని పది కాలాలపాటు పదిలపర్చుకోవచ్చు. కాలిఫోర్నియాలో ప్రతి నలుగురు

భారతీయుల్లో ఒకరు తెలుగువారు. ఈ తెలుగు భాషాబోధన ప్రారంభానికి కృషిచేసిన వారిలో కీలకమైన వారు మన మధ్య ఉన్న ప్రొ. రావ్ వేమూరి. తెలుగు భాషపైనున్న మమకారంతో ఈ కార్యక్రమానికి పూనుకుని ఆయా తెల్లుగు సంస్థలను సంప్రదించి, పిరాళాలు సేకరించి, దీని కొరకు కృషి చేశారు.  మీరంతా ఈ పథకంలో పాలు పంచుకుంటారని ఆశిస్తున్నాను. బర్కిలీలో తెలుగు భాషాబోధన ఈ ఫాల్ నుండి ప్రారంభమైంది. ప్రస్తుతం 12 మంది తెలుగు, తెలుగేతర పిద్యార్థులున్నారు. అంతా ఎంతో ఉత్సాహంగా నేర్చుకుంటున్నారు. ఇది ఇలాగే కొనసాగాలంటే మీ అందరి సహకారం అవసరం. ఆసక్తి ఉన్నవారు రావు గారిని కలిసి పివరాలు తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను.

నాకీ అవకాశమిచ్చిన CTC వారికి, పిన్న మీ అందరికి ధన్యవాదాలు. శలవు.

- హెఫ్సీబ సుంకరి